క్లుప్తంగా

నేడు రంజాన్ తోఫా పంపిణీ

గుత్తి: పట్టణంలోని 21వ వార్డులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రుఖియా బేగం స్వగృహంలో సోమవారం ఉదయం 9 గంటలకు ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, తోఫా దాత రుఖియా బేగం, రియాజ్ దంపతులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి హాజరవుతారని, పార్టీ శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు.

రెండు బైక్‌ల అపహరణ



సాయి గంగ వాటర్ ప్లాంట్ వద్ద బైక్ వేసుకెళుతున్న దృశ్యం

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో శనివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. వివరాల్లోకి వెళితే.. గుత్తిలోని కర్నూలు రోడ్డు రైల్వే గేట్ సమీపంలో సాయి గంగ వాటర్ ప్లాంట్ యజమాని సోము బైక్ ప్లాంట్ ముందుగా ఉండగా గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. ఆ దృశ్యం సీసీకెమెరా నిక్షిప్తమైంది. అలాగే గుత్తి ఆర్ఎస్‌లోని రోఫ్ మకాన్ ఏరియాలో నివాసముండే బాను ప్రకాష్‌కు చెందిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

పుట్లూరు: చాలవేముల గ్రామ సమీపంలో ఆదివారం పేకాట జూద కేంద్రంపై దాడి చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.2,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



విద్యుత్ స్తంభం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గుత్తి: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు గుత్తిలోని 20వ వార్డులో పట్టణ కన్వీనర్ పీరా, మున్సిపల్ కౌన్సిలర్ కేవీ రమణ నేతృత్వంలో విద్యుత్ సిబ్బంది కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. దీంతోపాటు రోడ్డుపై అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించారు.

ప్రయాణికుడికి తీవ్రగాయాలు

గుంతకల్లు: కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారీ పడి ఓ ప్రయాణికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన ఎస్.వెంకటాంపల్లి రైల్వేస్టేషన్‌లో సమీపంలో చేటు చేసుకుంది. వివరాలు.. కర్ణాటకలోని కొప్పల్‌కు చెందిన సుదీర్ బెంగళూరు నుంచి హంపి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. తెల్లవారుజామున 5.00 గంటల సమయంలో సుధీర్ డోర్ వద్ద నిలబడి ఉండగా రైలు కుదుపులకు ప్రమాదవశాత్తు కల్లూరు–గుంతకల్లు సెక్షన్‌లోని ఎస్.వెంకటాపల్లి రైల్వేస్టేషన్ వద్ద పడిపోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుధీర్‌ను గ్రామస్తులు 108లో గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

గార్లదిన్నె: కోటంక కొండల్లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి, 108 సాలాగ్రామ శివలింగాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

దానిమ్మ చెట్ల నరికివేత



నేలకొరిగిన దానిమ్మ చెట్లు

పెద్దపప్పూరు: మండలంలోని నారాపురంలో ఆదివారం తెల్లవారుజామున రామ్మోహన్ అనే రైతుకు చెందిన దాదాపు 25 దానిమ్మ చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. రైతు రామ్మోహన్ తనకున్న మూడెకరాల పొలంలో నాలుగేళ్ల క్రితం దానిమ్మ సాగు చేశాడు. ఆదివారం పంటకు నీరు పెట్టాలని పొలానికి వెల్లగా దానిమ్మ చెట్లు నేలకొరిగిపడి ఉండడంతో నిర్ఘాంతపోయాడు. బాధితుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జగనన్నే మళ్లీ అధికారంలోకి రావాలి



నెలగొండలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ



బుక్కరాయసముద్రం: కరపత్రం అందిస్తున్న ఎంపీపీ సునీత



యాడికి: కమలపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: కుల,మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు సుంకప్ప, వార్డు సచివాలయాల పట్టణ కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఎండీ.ఖలీల్ తెలిపారు. ఆదివారం 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, 8వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, వివిధ వార్డుల కౌన్సిలర్లు ఆయా వార్డుల్లోని గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు చిరకాలం గుర్తుంచుకోవాలని ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ ప్రజలకు సూచించారు. ఆదివారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోనూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. ప్రజల కోసం పరితపించే జగనన్న మనకు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. అలాంటి వ్యక్తికి అండగా ఉండి వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి తిరుగులేని విజయాన్ని కట్టాబెట్టాలని ప్రజలకు విన్నవించారు.

పామిడి: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామరాజుపల్లి గ్రామ సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాల విడుదల అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డీసీ ముత్యాల్‌రెడ్డి, రామాంజనేయులు, రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు సుధాకర్ రెడ్డి, ఎర్రిస్వామి, ఓబులేసు, హనుమంతరెడ్డి, ముత్యాల్‌రెడ్డి, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని 9, 24వ వార్డుల్లో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు పుష్పావతి, లక్ష్మిరాణి, వార్డు ఇన్‌చార్జ్‌లు జీపు రమణ, రమేష్‌రెడ్డి నేతృత్వంలో వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వార్డు వలంటీర్లు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జగనన్న స్టిక్కర్లను ఇళ్ల తలుపులకు అతికించారు. సచివాలయ పట్టణ కన్వీనర్ రంగస్వామి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి ఇంటింటా అపూర్వ ఆదరణ లభిస్తోందని సర్పంచ్ సుశీలమ్మ, ఎంపీటీసీ శంకరమ్మ, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు లాలూ నాయక్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బసినేపల్లి తండా గ్రామంలో వలంటీర్లు, గృహసారథులతో కలిసి వారు మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. ఆదివారం వడియంపేట గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలసి జగనే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపీపీ సునీత లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలు వస్తున్నాయా లేదా..ప్రభుత్వంపై మీ స్పందన చెప్పండని వివరాలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వ పాలన జగనన్న ప్రభుత్వ పాలన ఎలా ఉందని ఆరా తీశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత వెంకటరెడ్డి, బుల్లే నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని వైస్ ఎంపీపీ చెన్నప్ప, మండల సచివాలయాల కన్వీనర్ శివప్రసాద్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని కమలపాడు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటి యజమానులతో మాట్లాడి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు హరీష్ కుమార్ రెడ్డి, వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని సచివాలయం–2 పరిధిలో మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న విరూపాక్షేశ్వర నగర్, గుజ్జల సరళాదేవి నగర్‌లో సోమవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు.అలాగే సాయంత్రం 4 గంటలకు బీకేఎస్ పంచాయతీలోని కొట్టాలపల్లిలో కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

తాడిపత్రి: పట్టణంలోని 14 వార్డులో సోమవారం ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

యాడికి: చందన పంచాయతీలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు 'స్పందన'

యల్లనూరు: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రమాదేవి తెలిపారు. కిందస్థాయి సిబ్బందిని పంపకుండా అధికారులు హాజరుకావాలన్నారు. సిబ్బంది హాజరైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తహసీల్దారు పేర్కొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ముస్లింలకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న జామియా మసీదు ముతవల్లి

యాడికి: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జామియా మసీదు ముతవల్లి చిక్కేపల్లె ఫక్రుద్దీన్ మండల కేంద్రంలోని జామియా మసీదులో ఆదివారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ముతవల్లి మహమ్మద్ రఫీ, రహంతుల్లా, సులేమాన్, హాజీవలి, నిజాముద్దీన్, ఖాదర్‌వలి, హాజీ మస్తాన్, ఖాజామోదీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



గుత్తి: బైబిల్ మిషన్ చర్చిలో ప్రార్థనలకు హాజరైన భక్తులు



తాడిపత్రిలో ఈస్టర్ సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్లు

గుంతకల్లుటౌన్: పట్టణంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. కరుణామయుడైన యేసూక్రీస్తు పునరుత్థానాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తాదులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గుంతకల్లు రూరల్: పట్టణ శివారులోని కల్వరీ టెంపుల్‌లో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరీ టెంపుల్‌లో ఆదివారం ఉదయం 4 గంటల నుం,ఊ క్రీస్తు పునరుత్థాన వేడుకలు ప్రారంభమయ్యాయి. దైవజనులు సతీష్‌కుమార్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈస్టర్ సందర్భంగా కల్వరీ టెంపుల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీస్తు సమాధి కొండ, తోటలు ఆకట్టుకున్నాయి.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలోని అన్ని చర్చిల్లో ఈస్టర్ (ఏసయ్య పునరుత్థానం) వేడుకలను క్రైస్తవులు అత్యంత ఘనంగా నిర్వహించారు. గుత్తి ఆర్ఎస్‌లోని బైబిల్ మిషన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ అద్భుత కుమార్, మణి కుమారి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎస్ఐ చర్చిల్లో పాస్టర్ రెవరెండ్ సాల్మోన్ బాబు, డేవిడ్ నాయక్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుత్తి మండల క్రైస్తవ సంఘాల ప్రెసిడెంట్ వైపీ బాబు, కమిటీ సభ్యులు సునీల్, జోయెల్, దయానంద్, జేమ్స్, సురేంద్ర బాబు, నోయల్ , డేవిడ్ , వాసు అనిల్ కాంత్ తదితరులు పాల్గొన్నారు. గుత్తి ఆర్ఎస్‌లోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ మోహన్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మరణంపై విజయమే 'ఈస్టర్'

పామిడి: మరణంపై క్రీస్తు విజయమే ఈస్టర్ అని పాస్టర్ రెవరెండ్ సీబీ సౌజన్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అన్ని చర్చిల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్ఐ చర్చిలో చర్చి సెక్రటరీ పరదేశి విజయశేఖర్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆరాధనలో పాస్టర్ సీబీ సౌజన్య క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించారు. చర్చిని మల్లెపూలతో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చర్చి సభ్యులు వీరయ్య, జయరాజు, రవిరాజు, జకరయ్య, అబ్రహాం, రత్నరాజు, ఎం విజయభాస్కర్, ఆనంద్‌రాజ్, కరుణాకర్, కిష్టఫర్‌బాబు, దేవదాసు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పలు చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఆర్సీఎం చర్చిలో ఫాదర్ డేవిడ్ అర్లప్ప క్రీస్తు సందేశం అందించారు. అనంతరం మహిళలు ప్రత్యేక ఈస్టర్ భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

● ఉల్లాసంగా.....ఉత్సాహంగా..



బావిలో ఈత కొడుతున్న చిన్నారులు

యల్లనూరు: చూసేకి చిన్నారులు ....ఈతలో రారాజులే....గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఈత కోసం కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి ఈత కొట్టి ఇళ్లకు చేరుకుంటారు. భానుడి ప్రతాపానికి చిన్నారులు ఊర్ల దగ్గర్లోని బోరుబావులు, చెరువులు, కుంటలు వద్ద సేద తీరుతున్నారు. యల్లనూరు మండలం గడ్డంవారిపల్లి సచివాలయం పక్కనే ఉన్న బావుల్లో విద్యార్థులు ఈత కొడుతున్నారు. పలు విన్యాసాలు చేసుకుంటూ సంతోషంగా గడుపుతున్నారు. ఈత సమయంలో చాలా మంది చిన్నారులు నీటిలో చిక్కుకొని ఊపిరి ఆడక మృత్యువాత పడిన సందర్భాలు ఎన్నెన్నో. సరదా కాస్త విషాదం కాకుండా చిన్నారుల కదలికలను తల్లిదండ్రులు గమనిస్తుండాలి. ఏదైనా ప్రమాదం జరిగే వరకు లేకుండా పిల్లలను బావుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. వరుస సెలవులు రావడంతో తల్లిదండ్రులు పిల్లలపై కన్నేసి ఉంచాలి.





చిన్నారుల విన్యాసాలు

ఘనంగా చట్టి షరీఫ్ ఇఫ్తార్ వేడుకలు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని కొట్టాలపల్లి రోడ్డు సమీపాన వెలసిన ఆస్థానా-ఏ నూర్‌సా మావాతి మహబూబ్ సుబాహాని జెండా కట్ట వద్ద ఆదివారం ముస్లింలు గులామే గరీబ్ నవాబ్ ఛట్టీ షరీఫ్ ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలన్నారు. తోటి వారికి సాయపడే గుణం అలవర్చు కోవాలన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో సోదరా భావంతో మెలగాలన్నారు. నిర్వాహకులు హజరత్ మహబూబ్ పీర్ షా ఖాద్రీ చిస్తి బందానవాజీ (డిజిటల్ సాబ్) ఫతేహ్ ఖానీ ఇఫ్తార్ వేడుకలు నిర్వహించారు. పాతిమా మసీదు ముతవల్లి జాఫర్, మౌజన్ షాషావలి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థినిపై కుక్క దాడి

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న న్యూ సీపీఐ కాలనీకి చెందిన డిగ్రీ విద్యార్థిని చేతనపై ఆదివారం కుక్క దాడి చేసి కరిచింది. చేతన ఇంటి ముందు కూర్చొని ఉండగా ఉన్న ఫళంగా కుక్క ఒక ఉదుటన చేతన వద్దకు వచ్చి దాడి చేసి కరిచింది. చేతన చేతికి, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాలికకు గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని టి.కొత్తపల్లిలో మేఘమాల అనే బాలికకు ఆదివారం కుక్క కాటు వేసింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మేఘమాల స్థానిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. అయితే ఆదివారం సెలవు కావడంతో ఇంటి ఆవరణలో చిన్నారి ఆడుకుంటూ ఉండగా కుక్క దాడి చేసింది. గాయపడిన బాలికను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

14న సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రారంభం

అనంతపురం క్రైం: ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కొర్రపాడులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌ను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అదే రోజున ఎస్సీలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దళితులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు చామలూరు రాజగోపాల్, మిద్దె కుళ్లాయప్ప, భాస్కర్, నాగేశ్వర రావు, వెంకటరాముడు, రామచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి



పెద్దవడుగూరులో ఫెర్రర్ జయంతి నిర్వహిస్తున్న ఎస్సీ కాలనీవాసులు



బీకేఎస్‌లో ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు : రావులుడికి, పెద్దవడుగూరు, చిన్నవడుగూరు, దిమ్మగుడి తదితర గ్రామాల్లో ఆదివారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దవడుగూరు, క్రిష్టిపాడు లోని ఫెర్రర్ విగ్రహం వద్ద ఆయా గ్రామాల ప్రజల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సంఘం నాయకులు, సభ్యులు, రావులుడికి, విరుపాపురం, లో ఫెర్రర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెద్దవడుగూరు ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ వరలక్ష్మీ, సీఓ మంజుల, సీడీసీ మెంబర్లు ఆదినారాయణ, తిమ్మప్ప, నగేష్, రామాంజినేయులు, రంగమ్మ, ఆదిలక్ష్మి, ఆర్‌డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: ఉన్నత పాఠశాలలో రూ.60 లక్షలతో విద్యార్థుల తరగతి గదులు, పలు గ్రామాల్లో చెక్ డ్యాంలు, పేదలకు ఇళ్లు నిర్మించిన ఫాదర్ ఫెర్రర్‌ను మండల ప్రజలు జీవితాంతం గుర్తించు కుంటారని దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు కదిరప్ప నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ముంగిట ఉన్న పాదర్ ఫెర్ర ర్ విగ్రహానికి మండలంలోని దివ్యాంగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా ఆదివారం ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఫాదర్ ఫెర్రర్ చిత్రపటం ,విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. గార్లదిన్నెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీటీ ఇండియా ఫర్ ఇండియా(ఐఎఫ్ఐ) కార్యక్రమం డైరెక్టర్ నిరంజన్ మాట్లాడుతూ బడుగు,బల హీన వర్గాల అభివృద్ధి కోసం ఫాదర్ ఫెర్రర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం స్పందించు,సహాయం అందించు కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘాల నుంచి గ్రామస్తులు నగదు అందజేశారు. సీఓ వరలక్ష్మి, శ్రీనివాసులు, జ్యోతి, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి రూరల్: అబ్బేదొడ్డి, కొజ్జేపల్లి, తురకపల్లి, రజాపురం, పి.ఎర్రగుడి, ఊబిచెర్ల, కరిడికొండతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఆర్డీటీ సీడీసీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఫెర్రర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కొజ్జేపల్లి, తొండపాడు, కరిడికొండ గ్రామాల్లో ఫెర్రర్ చిత్రపటాన్ని ఊరేగించారు.

బుక్కరాయసముద్రం: బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలు మరువలేనివని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏటీఎల్ సుధాకర్, బధిరుల పాఠశాల మేనేజర్ సిస్టర్ ఆలీస్, ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలంలోని అరకటివేములలో ఆదివారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ ఏసమ్మ, ఆర్డీటీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌డీ నారాయణరెడ్డి, ఏటీఎల్ సుశీలమ్మ ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని (ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నాలెడ్జ్ సెంటర్‌ను) ప్రారంభించారు.

భక్తిశ్రద్ధలతో సంకష్ట హర చతుర్థి

పామిడి: స్థానిక భోగేశ్వరాలయంలో ఆదివారం రాత్రి సంకష్ట హర చతుర్థి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు రామేశ్వరశర్మ, చంద్ర, అనిల్ విఘ్నేశ్వరుడికి పంచామృతం, వివిధ పండ్లు, చెరుకురసం, పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఏకవింశతి పత్ర పూజ, అష్టోత్తరశత నామావలి, పుష్ప పూజ, నివేదన, కథ శ్రవణం, మంత్రపుష్ప పఠనం, మహామంగళ హారతి గావించారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

రేపు వైఎస్సార్ ఆసరా సంబరాలు

పామిడి: స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరై డ్వాక్రా మహిళలకు ఆసరా మూడో విడత మెగా చెక్కు పంపిణీ చేస్తారన్నారు. మండలంలోని డ్వాక్రా మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ఇగుడూరు గంగమ్మకు ప్రత్యేక పూజలు

తాడిపత్రి అర్బన్: ఇగుడూరు గ్రామ సమీపంలో వెలసిన గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయమే గంగమ్మ అమ్మవారికి జంతు బలులు ఇచ్చి మొక్కు బడులు తీర్చుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

14 నుంచి నిరసనలు

గుంతకల్లు: కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోదీ హటావో.. దేశ్‌కు బచావ్ అన్న నినాదంతో ఈనెల 14 నుంచి జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ తెలిపారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 14 నుంచి 31 వరకు జరిగే నిరసన కార్యక్రమాలను సీపీఐ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కడపలో దళిత అధికారి డాక్టర్ అచ్చన్న హత్య కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నిరసన చేస్తుండగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.గోవిందు, నియోజవర్గ కార్యదర్శి ఎం.వీ రభద్రస్వామి, సహాయ కార్యదర్శి బి.మహేష్, పట్టణ, మండల కార్యదర్శులు గోపీనాథ్, రాము, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్ పాల్గొన్నారు.